నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శనివారం | 19 ఏప్రిల్ 2025 పేజీలు 8

పిన్నాపురం సోలార్ ఎనర్జీ ప్రాజెక్టును ఆరు నెలల్లో పూర్తి చేసి

# జాతికి అంకితం చేస్తాం..

- అహోబిల క్షేత్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం
- కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడి
- అహోబిల క్షేత్రాన్ని సందర్శించిన కేంద్రమంత్రి


ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

**ఆళ్లగడ్డ , మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా ఓర్వకల్ మండలం పిన్నాపురం గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టు నిర్మాణం పనులను పరిశీలించేందుకు ఈరోజు తాము జిల్లాకు రావడం జరిగిందని రానున్న ఆరు నెలల లోపు పూర్తి చేసి

మిగతా 2లో

ఆక్టోపస్ కానిస్టేబుల్

# దారుణ హత్య

- ఆలస్యంగా వెలుగులోకి..
- నల్లమలలో మృతదేహం లభ్యం


ఆక్టోపస్ కానిస్టేబుల్ ఫరూక్ మృతదేహం

**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** పోలీసుశాఖలో ఆక్టోపస్ విభాగంలో పని చేస్తున్న కానిస్టే బుల్ ఒకరు దారుణ హత్యకు గురయ్యా రు. రాష్ట్ర రాజధానిలోని ఆక్టోపస్‌లో ఫరూక్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. ఆళ్ళగడ్డ నియోజకవర్గంలోని పెద్దకందుకూరు గ్రామానికి చెందిన ఫరూక్ స్వగ్రామానికి వెళ్తున్నట్లు సెలవు పెట్టాడు. సెలవు పూర్తయినా ఆయన విధుల్లోకి చేరకపోవడంతో ఉన్నతాధికారులు కుటుంబ సభ్యులను సంప్రదించినట్లు తెలుస్తోంది. స్వగ్రామానికి రాలేదని తెలుసుకున్న ఉన్నతాధికారులు ఫరూక్ కోసం విచారణ చేపట్టారు. ఇదే సమయంలో ఫరూక్ మృతదేహం నల్లమలలోని పచ్చర్లలో గుర్తించారు. ఫరూక్‌ను చంపి ఒక ప్లాస్టిక్ గోనే సంచిలో కట్టేసి నల్లమలలో పడవేశారు. నాలుగు రోజుల తర్వాత ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నాలుగు రోజుల క్రితమే ఫరూక్ హత్యకు గురైనట్లు పోలీసులకు ప్రాథమిక విచారణలో బయట పడింది. ఫరూక్ మృతదేహం పూర్తిగా కుళ్లిపోయింది. అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. హత్యకు కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వివాహేతర సంబంధమా మరేదైనా కారణమా అన్న కోణంలో దర్యాప్తు చేపట్టారు.


ఆక్టోపస్ కానిస్టేబుల్ ఫరూక్ (ఫైల్‌ఫోటో)

- ఏరియల్ ప్యూలో పరిశీలించిన కేంద్ర మంత్రి
- ఈ ప్రాజెక్టు భారతదేశానికి గర్వకారణం
- ప్రధాని మోదీ దార్శనీకతకు ఈ ప్రాజెక్టు ఉదాహరణ..
- ప్రాజెక్టును సుసాధ్యం చేసిన ఏపి ప్రభుత్వం
- కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి

ప్రపంచంలో ప్రతిష్టాత్మకమైనది

# గ్రీన్‌కో

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో/ఓర్వకల్లు :** కర్నూలు జిల్లా ఓర్వకల్లు సమీపంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టు ప్రపంచ స్థాయిలో ప్రతిష్టాత్మకమైనదిగా కొనియాడారు కేంద్ర కన్స్యూమర్ అఫైర్స్, న్యూ, రెన్యువబుల్ ఎనర్జీ శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి . శుక్రవారం ఆయన ఈ ప్రాజెక్టును సందర్శించారు. ముందుగా హెలిక్యాప్టర్‌లో ప్రాజెక్టుల పనులను పరిశీలించిన ఆయన అప్పర్ ఇన్‌టేక్ పాయింట్ రిజర్వాయర్ నుండి నీటిని పైపుల ద్వారా టర్బైన్‌ల వరకు సరఫరా చేసే విధానాన్ని పరిశీలించారు. ఆయన వెంట నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి.వెంకటేష్ ,కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు,పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ఉన్నారు. గ్రీన్‌కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్టు

మిగతా 2లో


ఏరియల్ వ్యూలో పరిశీలిస్తున్న కేంద్రమంత్రి


మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్,అధికారులతో కలిసి చెట్లకు నీరందిస్తున్న మంత్రి ప్రహ్లాద జోషి

భక్తి శ్రద్ధలతో

# గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు

- భక్తులతో నిండిపోయిన ప్రార్థన మందిరాలు
- క్రీస్తు శిలువలో పలికిన ఏడు మాటలు గురించి వివరించిన పాస్టర్లు

2లో


ఏసుక్రీస్తు సందేశాన్ని ఇస్తున్న పాస్టర్


పాల్గొన్న క్రైస్తవ సోదరులు

స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రిలో అందుబాటులోకి

# మరిన్ని సేవలు

- నేడు రేడియోథెరపీ,డయాగ్నోస్టిక్ యూనిట్స్ ప్రారంభం
- ప్రారంభించనున్న రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్,పరిశ్రమల శాఖ మంత్రి టిజి.భరత్





**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మితమైన స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రిలో నేటి నుండి ముఖ్యమైన సేవలు అందుబాటులోకి రాబోతున్నాయి. రేడియోథెరపీ, డయాగ్నోస్టిక్ యూనిట్స్ రోగుల సేవలోకి రానున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్ శనివారం వీటిని ప్రారంభించబోతున్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మంత్రులిద్దరూ ఆసుపత్రిలో పర్యటించబోతున్నారు. రేడియోథెరపీ, డయాగ్నోస్టిక్ యూనిట్స్‌ను ప్రారంభించిన అనంతరం క్యాన్సర్ ఆసుపత్రిలోని లినాక్, సిటి సిములేటర్, రేడియోథెరపీ

మిగతా 2లో

# ప్రపంచంలో ప్రతిష్టాత్మకమైనది గ్రీన్‌కో

(మొదటి పేజీ తరువాయి)





వేగవంతమైన పురోగతిని మంత్రి ప్రశంసించారు. ప్రపంచంలోనే మొట్టమొదటి, అతిపెద్దప్రాజెక్టు గ్రీన్‌కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టు మన దేశంలో ఉండడం గర్వకారణమని ఆయన చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో ఈ ప్రాజెక్టు మంచి ఉదాహరణ అని ఆయన అన్నారు. ఈ ప్రయత్నాన్ని సుసాధ్యం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్య ర్యంలోని ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలిపారు. గ్రీన్‌కో సంస్థ చైర్మన్ చలమలశెట్టి అనిల్‌కుమార్ మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఈ ప్రాంతం లోఆర్థిక వృద్ధిపెరుగుతుందని,అనుబంధ పరిశ్రమలు పెద్ద సంఖ్యలో వస్తాయని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. స్వచ్ఛ మైన ఇంధన ఉత్పత్తి, నిల్వ, డిమాండ్‌పై సరఫరా కోసం రూపొందిం చబడిన ఈ ప్రాజెక్టు భారతదేశ ఇంధన భద్రతను పెంచడంలో, పర్యావరణ అనుకూల వనరులకు పరివర్తనను వేగవంతం చేయడం లో కీలకపాత్ర పోషిస్తుందని ఆయన చెప్పారు. మంత్రి ప్రహ్లాద్ జోషి వెంట భాజపా జిల్లా ఇంఛార్జ్ అంకాలరెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ పరమహంస, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఓర్వకల్ తహశీల్దార్ విద్యాసాగర్,కర్నూలు, నంద్యాల జిల్లాలకు సంబంధి చిన పోలీస్ సిబ్బంది,గ్రీన్ కో సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పిన్నాపురంసోలార్ ఎనర్జీ ప్రాజెక్టును ఆరు నెలల్లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

జాతికి అంకితం చేస్తామని కేంద్ర ఎనర్జీ రెన్యువల్ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన అహోబిలం క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సంద ర్భంగాఆయన విలేకరులతో మాట్లాడుతూ సోలార్ గ్రీన్ కో ప్రాజెక్టు ఒక వరం లాంటిదని తెలిపారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ ప్రాజెక్టును త్వరలోనే నిర్మాణం పనులను పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుందని కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి తెలిపారు. అహోబిలంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శిం చుకోవడం ఈరోజు తనకు ఎంత ఆనందంగా ఉందని .. మా ఇంటిదైవం కులదైవం అయినా లక్ష్మీనరసింహస్వామి వారు తమకు ఆరాధ్య దైవమని ఆయన తెలిపారు. కర్ణాటకలోని బీజాపూర్ లో కూడా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం ఉందని ఆయన తెలిపారు. అహోబిల క్షేత్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని ఆయన అన్నారు.

**అహోబిలేశుని దర్శించుకున్న కేంద్రమంత్రి.. :** ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో శుక్రవారం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్



మంత్రి ప్రహ్లాద జోషికి చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయ అర్చకులు

రాణా, దేవస్థానం వేద పండితుల బృందం ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఎగువ దిగువ అహోబిలం క్షేత్రాల లో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి , శ్రీ అమృతవల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగమంటపంలో వేద పండితు లు ఆయనకు ఆశీర్వచనం పలికి శ్రీ స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా ఆళ్లగడ్డడీఎస్పీ ప్రమోద్, సి ఐ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ పై టీడీపీ నాయకులు హర్షం

- ఎస్సీ సామాజిక వర్గానికి కూటమి ప్రభుత్వ మేలు



మాట్లాడుతున్న టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎస్సీ సామాజిక వర్గానికి మేలు చేసిందని, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ పై మంత్రివర్గం ఆమోదం పొందడం హర్షనీయమణి ఎస్సీ సెల్ టీడీపీ నాయకులు మల్లెలఆల్ ఫ్రెడ్‌రాజు, సుందర్ రాజు, అనిల్ కుమార్, రాజేంద్ర, అంబేద్కర్, శాలెం, సుందర్ రాజు, దావీదు, రాజు, మనీ, ప్రకాష్, దేవదాసులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గీకరణ వలన డీఎస్సీతో పాటు పలు ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాలు, విద్యాలయాల్లో సీట్లు భర్తీకు దోహద పడుతుందన్నారు. తద్వారా అనగారిన ప్రజల బతుకులు సాఫీగా సాగుతాయని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి సీఎం చంద్రబాబు ఎస్సీలలో 59 కులాలకు న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డిలకు, సహకరించి కూటమి నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. జక్కిరయ్య, పౌలయ్య, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో శుభ శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. గత గుడ్ ఫ్రైడే ముందు నలభై రోజులగా భక్తి శ్రద్ధతో విశ్వాసులు ఉపవాసం ముండి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ప్రపంచ మానవాలికి శాంతి సమాధానం,రక్షణ కలుగజేయుటకు సృష్టి కర్తనే మహిమను వదిలి మనుష్య కుమారునిగా జన్మించి మానవాళి పాప పరిహార్ధ బలిగా సిలువలో పలికిన ఏడు మాటల ద్వారా సమస్త మైనదని పలికిన దేవుని కుమారుడు యేసుక్రీస్తు త్యాగం, సిలువ మరణం సందేశాలను విశ్వాసులకు బోధకులు వివరించారు. సిలువలో పలి కిన ఏడు మాటలు ఒక్కరిగా పలుకి వివరించారు. ఈ సందర్భంగా





గుడ్ ఫ్రైడే సందర్భంగా బోధిస్తున్నా పాస్టర్ చంద్రశేఖర్, ప్రత్యేక ప్రార్ధనలో విశ్వాసులు

ప్రత్యేక పాటలు ప్రార్ధనలు చేసి యేసే సర్వలోక మానవాళికి సత్యం మార్గం జీవము అని ఆయనను నమ్మి విశ్వాసించి ఆయనను వెంబడిచితే మోక్షం పొందవచ్చని బోధకులు బోధించారు.

# భక్తి శ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే ప్రార్థనలు



సంకీర్తనలు ఆలపిస్తున్న దృశ్యం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఆయా చర్చిలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే ప్రార్థనలు భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నా రు. ముఖ్యంగా నగరంలోని అతిపెద్ద చర్చిలైన కోల్స్, సిఎస్ఐ, హోసన్న మందిరాలలో భక్తులు వేలాదిగా ప్రార్థనలకు తరలివచ్చారు. నగరం లోని చర్చిలన్నీ భక్తులతో కిటకిటలా డాయి. ఈ సందర్భంగా ఆయా చర్చిల్లోని రెవరెండ్ పాస్టర్లు ఏసుక్రీస్తు శిలువలో మరణించి నప్పుడు పలికినటువంటి ఏడు విలువైన మాటల గురించి తెలియజేశారు. అందులో మొదటిది తండ్రి మీరేమి చేయుచున్నారు వీరు ఎరుగరు గనుక వీరిని క్షమించమని, రెండవది నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువు, మూడవది అమ్మ ఇదిగో నీ కుమారుడు ఇదిగో నీ తల్లి, నాలుగవది నా దేవా నా దేవా నన్ను ఎందుకు చేయి విడిచితివి, ఐదవది నేను దప్పికొనుచున్నాను, ఆరవది సమాప్తమైనది, ఏడవది తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుచున్నాను. ఇవి ఏసుక్రీస్తు మానవుల పాప పరిహారార్థమై తన ప్రాణాన్ని ఫలంగా శిలువలో పెట్టి ప్రాణ త్యాగం చేస్తూ పలికినటువంటి ఈ మాటలు యొక్క ముఖ్యమైన సారాంశాన్ని గురించి వాటి అర్థాలను గురించి పాస్టర్లు భక్తులకు వివరించారు. ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని శ్రమలు వచ్చినా మంచికే అందరు పాటుపడాలని శాంతితో సమాధానంతో సాటి వారి పట్ల ప్రేమ దయ వంటి గుణాలు అలవరచుకోవాలని తెలియజేశారు. ఏసుక్రీస్తు మరణించిన దినం అందరికి దుఃఖకరమైన దినం అయినప్పటికీ ఆయన ప్రపంచంలోని మానవాళి పాపాలను కడగడానికి శిలువలో తన ప్రాణం త్యాగం చేసిన సందర్భంగా అందరు శుభ శుక్రవారంగా ప్రార్థనలు చేసి జరుపుకుంటారన్నారు. ఏసుక్రీస్తు శిలువలో శరీరమంతా నలగగొట్టబడిన, రక్తం కారుతున్నా తల్లి పట్ల తనకున్న ప్రేమను బాధ్యతను మరువలేనిదని రెవరెండ్ డాక్టర్ పిపి వరప్రసాద్ రావు తెలిపారు. తల్లి బాధ్యతలను తన శిష్యులకు అప్పగించిన విధానాన్ని ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకుని తల్లిదండ్రులను గౌరవించాలని తెలిపారు. ఏసుక్రీస్తు యొక్క ఆధ్యాత్మిక జీవితాన్ని భక్తులకు తెలియజేశారు. రెవరెండ్ డాక్టర్ ఎం థియోడర్ జకబ్, వివిఎస్ రవికుమార్, రెవరెండ్ సిహెచ్ రవిబాబు, రవిరెడ్డి, డాక్టర్ ఎంబిడి ప్రసాద్ రావు, రెవరెండ్ ఎస్ తామస్ సాల్మన్ రాజు, రెవరెండ్ సిహెచ్ కరుణాకర్, పెర్సీ ఇమ్మానియేల్, జివిఎస్ విద్యాసాగర్, ఎం రాజారావు, వి సారమ్మ తదితరులు బైబిల్‌లోని ఏసుక్రీస్తు మాటలను వివరించారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తుకు సంబంధించినటువంటి సంకీర్తనలు భక్తులు ఆలపించారు.

## స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రిలో అందుబాటులోకి మరిన్ని సేవలు

(మొదటి పేజీ తరువాయి)

ప్లానింగ్ గదులను కూడా మంత్రులు ప్రారంభించబోతున్నారు. ప్రివెంటివ్ అంకాలజీ ఓపిని వారు పరిశీలిస్తారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని బర్న్స్ వార్డును పరిశీలించిన అనంతరం సూపర్‌స్పెషాలిటీ బ్లాక్‌లోని క్యాథ్ ల్యాబ్‌ను పరిశీలించి స్టెమీ కార్యక్రమంలో పాల్గొంటారు. సిటి సర్జరీ విభాగాన్ని కూడా వారు పరిశీలిస్తారు. అనంతరం లె క్చర్ గ్యాలరీలోని సమావేశ మందిరంలో డాక్టర్లతో సమావేశమవుతారు.

## విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలి

వెల్దుర్తి విద్యుత్ ఏఈఈ

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** నేడు మూడవ శనివారం సందర్భంగా విద్యుత్ లైన్లు, సబ్‌స్టేషన్ నిర్వహణలో భాగంగా వెల్దుర్తి పట్టణంతోపాటు కలుగొట్ల, రామళ్లకోట విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని వినియోగదారులకు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పాడుతుందని వెల్దుర్తి మండల విద్యుత్ ఏఈఈ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలోని వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు త్రీఫేస్ వ్యవసాయ విద్యుత్ వేళలు అన్ని ఫీడర్లు ఉదయం 5:00 గంటల నుండి 9:00 గంటల వరకు, మధ్యాహ్నం 1:00 గంట నుండి సాయంత్రం 6:00 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. కావున విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయానికి వినియోగదారులు విద్యుత్‌శాఖ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# ఈదురు గాలుల భీభత్సం

బనగానపల్లెమేజర్,న్యూస్:

బనగానపల్లె మండలంలోని పసుపల రహదారిలో శుక్రవారం సాయంత్రం ఉరుములతో కూడిన ఈదురు గాలులతో చిన్నరాజుపాలెం సమీపంలో ఆర్.అండ్.బి రహదారి వెంట ఉన్న వృక్షాలు నేల కూలి ట్రాఫిక్‌కు అంతరాయం కల్పించింది. అలాగే మామిడి రైతులకు కూడా నష్టం వాటిల్లింది. చిన్నరాజుపాలెం తాండాలో మద్దిలేటి నాయక్ అనే రైతుకు చెందిన మామిడి చెట్లు వేర్లతో సహా పడిపోవడం జరిగింది. దీంతో ఈదురు గాలుల వల్ల ఈ రైతులకు భారీ నష్టం వచ్చిందని సదరు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



# వయ్యారి భామ మొక్కలను పూర్తిగా నిర్మూలించాలి




రైతులతో వివరాలు సేకరిస్తున్న విద్యార్థులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో వయ్యారి భామ (పార్తీనియం) మొక్కలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తద్వారా మానవాళికి వచ్చే ఊపిరితిత్తుల వ్యాధుల నుంచి రక్షింపబడతారని ప్రొఫెసర్లు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తమ్మడపల్లె గ్రామంలో ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా వయ్యారి భామ మొక్కల నిర్మూలనకై గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఈ మొక్కల వల్ల వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులతో మమేకమై వారు పండించే పంటలు, వాటి వల్ల వచ్చే ఆదాయ వనరులు, పెట్టుబడులపై సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు డా.ఎం.అర్జున్ నాయక్, లోకేష్, చంద్రశేఖర్, ఎన్‌ఎస్‌ఎస్ ఇన్‌చార్జ్‌లు డా.వై. మాధవి, డా.సి.శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో నడవండి

- కాశీ జగద్గురు మల్లికార్జున విశ్వారాధ్య శివచార్యులు
- ప్రతి ఒక్క వీరశైవ లింగాయితీలు అందించిన సహకారంతోనే అడ్డ పల్లకీ,సంగీత ఇష్టలింగ పూజా కార్యక్రమాలు జరిగాయి



ఇష్టలింగ పూజా మహామంగళారతి కార్యక్రమం దృశ్యం

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరు ధర్మమార్గంలో నడవాలని శ్రీమద్ కాశీ జ్ఞాన సింహాసనదీశ్వర శ్రీశ్రీశ్రీ 1008 జగద్గురు మల్లికార్జున విశ్వారాధ్య శివచార్యులు జంగమనవాడి కాశీ పీఠ (వారణాసి) భక్తులకు సూచించారు.హొళగుంద వీరశైవ లింగాయితీలు కలిసి కట్టుగా ధన సహకారం చేయడంతో కాశీ జగద్గురుల గురవారం అడ్డ పల్లకి,శుక్రవారం శ్రీ సిద్దేశ్వరస్వామి దేవాలయం ప్రాంగణంలో సంగీత ఇష్టలింగ పూజా కార్యక్రమాలను జరిగాయి.వీరశైవ లింగాయితీల కులస్తులు గ్రూప్‌గా ఏర్పడి ఇంటింటా తిరికి కులస్తుల సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహించారు.కాశీ జగద్గురులు చేసిన ఇష్టలింగ పూజలను భక్తులు భకిశ్రద్దలతో పూజలు చేశారు.కార్యక్రమానికి భక్త మహిళలు అధిక సంఖ్యలో హజరై పూజలను తిలగించారు. బృహత్తర కార్యక్రమం విశేషంగా జరిగింది. అష్టోత్తర నామావళి,మహామంగళారతి పూజలు కనువిందుగా నిర్వహించారు.భక్తలను ఉద్దేశించి కాశీ జగద్గురులు మాట్లాడుతు ఆధ్యాత్మిక చింతన అలమర్చికుని,ప్రతి ఒక్కరు భక్తమార్గంలో నడవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి హంపి సావిర దేవర మహంతిన మఠం ఎమ్మిగనూరు వామదేవ మహంత శివచార్యులు, నందిపుర మఠం మహేశ్వర శివచార్యులు, కల్‌హోళే సంస్థాన మఠం పాల్తూరు చెన్నవీర శివచార్యులు, పురవర్గమఠం జంగమర హోసల్లి అజాత శంభు లింగ శివచార్యులు,హిరేమఠం రవడకుంది శివయోగి శివచార్యులు,కోట్టూరుస్వామి శాఖమఠం శ్రీధరగడ్డ మరికోట్టూరు దేశికేంద్ర మహాస్వామిలు హజరైయ్యారు. రెండు రోజుల పాటు జరిగిన బృహత్తర కార్యక్రమాలకు భక్తులు మండలం నుండి కాకుండా చుట్టు పక్కన ప్రాంతాల నుండి,కర్ణాటక రాష్ట్రం నుండి అధిక సంఖ్యలో హజరైయ్యారు.ఆదేవిధంగా సిదేశ్వ రస్వామి దేవాలయ ప్రాంగణంలో సేవాసమితి వారు కలబుర్గి శరణబసవేశ్వర మహాపురాణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

# వర్షపు నీరు నిలవకుండ చర్యలు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరంలో అశోక్‌నగర్ రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కింద వర్షం పడినప్పుడు నీరు నిలవకుండ తగు చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు తెలిపారు. శుక్రవారం అక్కడ జరుగుతున్న మురుగు కాలువల పునరుద్దరణ పనులను కమీషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వర్షం కురిసినప్పుడు అశోక్ నగర్ రైల్వే బ్రిడ్జి కింద వర్షపునీరు నిలిచి వాహనదారులు ఇబ్బంది పడుతున్నట్లు రాష్ట్ర మంత్రి టీజీ భరత్ దృష్టికి వచ్చిందని అప్పుడు తక్షణమే తాత్కాలిక పనులు చేపట్టామన్నారు. ప్రస్తుతం సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు 25మంది ప్రత్యేక సిబ్బందితో చర్యలు చేపట్టామని కమీషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య పర్యవేక్ష అధికారి నాగరాజు, తనిఖీదారుడు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక సేవలో ఆర్యవైశ్యులు

## – ఉచిత చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్యవైశ్య సంఘం డైరెక్టర్

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** వ్యాపార రంగం తో పాటు సామాజిక సేవలో ముందుంటామని ఆస్పరి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ శెట్టి, ఆదోని పట్టణ వాస్తవ్యులైన ఆర్యవైశ్యసంఘం జిల్లా డైరెక్టర్ ప్రహ్లాదశెట్టిలు పేర్కొన్నారు. శుక్ర వారం ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఆస్పరిలో ఉచిత చలివేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన ప్రజలకు దాహార్తి తీర్చడానికి చలివేంద్రం, మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్ర జలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.మున్ముందు సామాజిక సేవలు చేయ డంలో ముందు వరుసలో ఉంటామన్నారు. ఆర్యవైశ్యులు మాణిక్యాల శెట్టి, సూరయ్య, పవన్,

# ఏసుక్రీస్తు చూపిన మార్గంలో నడవాలి



**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ఏసుక్రీస్తు ప్రపంచ మానవాళి పాప పరిహారమై శిలువపై తన ప్రాణాలను త్యాగం చేశారని ఆయన చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని పాస్టర్ రెవరెండ్ దేవదానం పేర్కొ న్నారు. శుక్రవారం మంత్రాలయం మండల పరిధిలోని బుధూరు, సూగురు, మంత్రాల యం, చిలకలడోన,కల్లుదేవకుంట, చట్నేహళ్ళి, మాధవరం, రచ్చుమర్రి, మాల పల్లి, వగరూరు, తిమ్మాపురం, రాంపురం, నారాయణపురం, కాచాపురం, కాగల్లు, బసాపురం గ్రామాల్లో గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రార్థనలు నిర్వహించారు. ఆయా చర్చిలలో పాస్టర్లు ఏసుక్రీస్తు సేవలు, త్యాగల గురించి సందేశాలను ఇచ్చారు.

# ఆలూరులో తెదేపా కార్యకర్తలకు అండగా..

# వైకుంఠం కుటుంబం





**ఆలూరు,మేజర్ న్యూస్ :** కర్నూల్ జిల్లాలో ఆలూరు నియోజకవర్గంలో టీడీపి కార్యకర్తలకు అండగా ఉండే ఒకేఒక్క కుటుంబం వైకుంఠం కుటుంబం అని టీడీపీ రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్,జ్యోతిలు అన్నారు.శుక్రవారం ఆలూరు లో తమ నివాసంలో వైకుంఠం శివ ప్రసాద్ జన్మదిన వేడుకలు సందర్భంగా నియోజకవర్గంలో పలు గ్రామాల నుండి కార్యకర్తలు పూలమాలలు, పుష్పగుచ్చాలు,శాలువాలతో కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆస్పరి మాజీ ఎంపిపిలు కృష్ణ యాదవ్,బిల్లేకల్ వెంకటేష్,దేవనకొండ మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, మాజీ జడ్పిటిసి ఉచ్చీరప్ప, కురువ జయరాం, టీడీపి ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు చిన్న హ్యాట శేషగిరి,ఈరన్న గౌడ్, ముత్తుకూరు మల్లికార్జున, మండల కన్వీనర్ విజయ్ గౌడ్,షేక్షా వలి,బీఎస్ఎన్ఎల్ మెంబర్ అట్టేకల్ జీవన్ కుమార్,రాజశేఖర్, రహమాన్ ,విష్ణు, శీనప్ప లు ముందుగా వైకుంఠం శివ ప్రసాద్, జ్యోతి దంపతులను శాలువా కప్పి పూలమాలతో సన్మానించి భారీ కేక్ ను కట్ చేయించారు. టీడీపి అధికారంలోకి రావడం రాబోవు కాలంలో రాష్ట్ర రాజకీయాల్లో ఆలూరు నియోజకవర్గంలో పెను మార్పులు వచ్చే అవకాశం ఉండడంతో టీడీపి కార్యకర్తలు, నాయ కులు,ఆశావాహులు భారీగా వాహనాల్లో బయలు దేరి వైకుంఠం దంపతులను ఆశీర్వదించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా వైకుంఠం శివ ప్రసాద్ మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో టీడీపి కార్యకర్తలకు అండగా ఉండేది ఒకేఒక్క కుటుంబం వైకుంఠం శివ ప్రసాద్ కుటుంబమని అన్నారు.రాత్రి, పగలు తేడా లేకుండా అర్ధరాత్రి ఎవరైనా తెలుపుతడితే వారి సమ స్యను తన సమస్యగా భవిస్తానని ఇక్కడ పార్టీ అధికారంలోకి వచ్చి నా ఇంకా టీడీపి కార్యకర్తలకు న్యాయం జరగడం లేదని వారు వాపోయారు. కార్యకర్తలకు ఇవ్వాల్సిన పోస్టులలో లంచాలు అడుగుతున్నట్లు సమాచారం వచ్చిందని పార్టీ అధినేత అన్ని చూస్తు న్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలకు అండగా ఉంటామని తెలి పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అల్లారు దిన్నె మల్లయ్య, నరసి రెడ్డి,బలరాం చౌదరి,ఎంపీటీసీనరసన్న,ఎర్రిస్వామి, సిద్ధప్ప, వెంకట రాముడు, పరశురాం,అఖిల్,విశ్వ,లింగ,నరసింహులు, షేక్సావలి,ఈ రన్న, సుదర్శన్,శీనప్ప,రాము,సవారీ,మల్లికార్జునలు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ చట్టం పూర్తిగా రద్దు అయ్యేంత వరకు పోరాటం

## – వైఎస్ఆర్‌సీపీ మైనార్టీ నేతల పిలుపు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ముస్లిం సమాజానికి తీవ్ర నష్టం జరిగే వక్ఫ్ సవరణ చట్టం పూర్తిగా రద్దు అయ్యేంత వరకు ముస్లిం సమాజం అంతా ఏకతాటిపైకి వచ్చి పోరాడాలని నంద్యాల జిల్లా వైఎస్ఆర్‌సీపీ మైనార్టీ నేతలు ఇంటెక్చువల్ వింగ్ డిస్ట్రిక్ట్ ప్రసిడెంట్ రసూల్ ఆజాద్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవనగర్ బాషలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి వక్ఫ్ సవరణ బిల్లుపై వ్యాక్యానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కేంద్రంలోని ఉభయ సభలలో ముస్లిం సమాజానికి తీవ్ర నష్టం కలిగించే వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెడితే అందుకు మద్దతుగా టీడీపీ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మద్దతు పలకడం ముస్లిం సమాజానికి తీరని ద్రోహం చేయడమన్నారు. ముస్లింల ఓట్లతో అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడు తమను మోసం చేశారని, ముస్లింల శ్రేయస్సు కోసం అల్లా పేరున దాతలు వచ్చిన భూములను కొల్లగొట్టేందుకు నల్లచట్టాలను అమలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. వైఎస్ఆర్‌సీపీ అద్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా తమ నేతలు రెండు సభల్లో వ్యతిరేక ఓటు వేశారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి నాయకత్వంలో గాంధీ చౌక్ నందు మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మౌలానా ఇంతియాజ్ అహమ్మద్, షఫీ, హఫీజ్ అబ్దుల్ గఫూర్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సీపీ ముస్లిం నాయకులు రసూల్ ఆజాద్, దేవనగర్‌బాష

సూర్య www.suryaa.com

శనివారం 19 ఏప్రిల్ 2025

నేలకొరిగిన అరటితోటను పరిశీలిస్తున్న అధికారి, రైతు ప్రేమ్‌సాగర్‌రెడ్డి







దిబ్బతిన్న షేర్‌నెట్‌ను అధికారికి చూపిస్తున్న రైతు శ్రీనివాసులు

# ఈదురు గాలుల భీభత్సం

- అరటి తోటలు ధ్వంసం
- రూ.4కోట్ల మేరా ఆస్తినష్టం
- నేలకొరిగిన మామిడి చెట్లు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** గురువారం 17వ తేది వీచిన ఈదురుగాలులకు ప్యాపిలి మండలంలో అరటి తోటలను సాగు చేసిన రైతులకు విషాదం మిగిలింది. గురువారం వీచిన ఈదురుగాలులకు మండల పరిధిలోని పిఆర్.పల్లి, గుడిపాడు, నల్లమేకలపల్లె, చంద్రపల్లి, హెచ్‌ఆర్ పల్లి, పెద్దపాయ గ్రామాలలో 50 ఎకరాల్లో సాగులో ఉన్న అరటితోటలు నేలకొరిగినట్లు హార్టికల్చర్ అసిస్టెంట్ షేక్ షానవాజ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పిఆర్.పల్లె గ్రామానికి చెందిన రైతు ప్రేమ్‌సాగర్‌రెడ్డికి సంబందించిన ఈదురుగాలులకు నేలకొరిగిన అరటితోటతో పాటు ఇతర రైతుల అరటితోటలను జిల్లా ఆధికారుల ఆదేశాల మేరకు హార్టికల్చర్ అసిస్టెంట్ షేక్ షానవాజ్ పరిశీలించారు. ఈ ఈదురుగాలుల వల్ల దాదాపు రూ.4కోట్ల ఆస్తినష్టం జరిగినట్లు తెలిపారు. అనంతరం నివేదికలను ప్రభుత్వానికి పంపుతామన్నారు.

**దెబ్బతిన్న షేర్‌నెట్ :** పిఆర్.పల్లి గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసులుకు చెందిన షేర్ నెట్ గురువారం వీచిన ఈదురుగాలులకు దెబ్బతిందని, దీంతో రైతు శ్రీనివాసులకు రూ.3లక్షలు ఆస్తినష్టం వాటిల్లిన్నట్లు హార్టికల్చర్ అసిస్టెంట్ షేక్ షానవాజ్ పేర్కొన్నారు.

**బనగానపల్లెమేజర్,న్యూస్ :** బనగానపల్లె మండలంలోని పసుపల రహదారిలో శుక్రవారం సాయంత్రం ఉరుములతో కూడిన ఈదురు గాలులతో చిన్నరాజుపాలెం సమీపంలో ఆర్.అండ్.బి రహదారి వెంట ఉన్న వృక్షాలు నేల కూలి ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించింది. అలాగే మామిడి రైతులకు కూడా నష్టం వాటిల్లింది. చిన్నరాజుపాలెం తాండాలో మద్దిలేటి నాయక్ అనే రైతుకు చెందిన మామిడి చెట్లు వేర్లతో సహా పడిపోవడం జరిగింది. దీంతో ఈదురు గాలుల వల్ల ఈ రైతులకు భారీ నష్టం వచ్చిందని సదరు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## క్రీస్తు త్యాగాలకు ప్రతీక గుడ్ ఫ్రైడే



బండి ఆత్మకూరులో శిలువ మోస్తున్న దృశ్యం

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** సమాజంలో నెలకొన్న చెడును తొలగించడానికి ఏసు క్రీస్తు చేసిన త్యాగాల ఫలితమే గుడ్ ఫ్రైడే గా జరుపుకుంటు న్నామని పలువురు పాస్టర్లు బోధించారు. గుడ్ ఫ్రైడే పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా క్రైస్తవ సోదరులు శిలువను మోసి, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రార్థనలో పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి పాస్టర్లు క్షమ, దయాగుణం, కరుణమయుడైన ఏసుక్రీస్తు లోకంలో ఉన్న పాపులను పరిశుద్ధులుగా చేసే క్రమంలో తన రక్తాన్ని చిందించి శిలువ ఎక్కారని హితోపదేశం చేశారు. ఏసుక్రీస్తు శిలువపై చివరిసారిగా పలికిన ఏడు వాక్యాలను వివరించారు. సమస్త మానవాళిలో ధైర్యం నింపుతూ చిరునవ్వుతో యేసు ప్రభువు తన దేహాన్ని బలిదానం చేశారని, ఉపవాసాలతో ఏసుప్రభువు ప్రసన్నం చేసుకోవాలని పలువురు సూచించారు. చర్చిలలో క్రైస్తవ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రార్థనలు చేశారు.

## సుదీర్ఘ పోరాటాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ

### – ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు



మాట్లాడుతున్న ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు సుభాష్ చంద్ర మాదిగ

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** మందాకృష్ణ నాయకత్వం 30 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం ఫలితమే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు సుభాష్ చంద్ర మాదిగ, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు, న్యాయవాది రవి కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్పిఎస్ కార్యాలయంలో ఎస్సీ వర్గీకరణ అమలు కావడంతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాదిగ, మాదిగ ఉప కులాల్లో ఉదయించిన సూర్యుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ అని, మా ఉద్యమాలకు బడుగు బలహీన వర్గాల పోరాటానికి అండగా నిలిచి ఎస్సీవర్గీకరణ చేసి మాదిగ మాదిగ ఉపకులాలకు వెలుగునింపింది భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, సీఎం చంద్రబాబు నాయుడులేనని ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి పెద్ద సంజప్ప మాదిగ, రామాంజనేయులు మాదిగ, ఎమ్మార్పిఎస్ మండల ఇంచార్జీ, అధ్యక్షులు చిన్న సంజన్న మాదిగలు అన్నారు. అనంతరం ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో వెల్లి కేక్ కట్ బాణసంచ పేల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం నరేంద్రమోడీ, చంద్రబాబు, మందాకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ అమలు కావడానికి మందకృష్ణ మాదిగ నడిపించిన మాదిగ దండోరా ఉద్యమానికి అండగా నిలిచిన బిజెపి, సీపీఎం, సీపీఐ విప్లవ పార్టీలు, కుల సంఘాలు, ప్రజాసంఘాలు సామాజిక ఉద్యమానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, అనుబంధ సంఘాలు కృతజ్ఞతలు తెలిపారు. ఎంఎస్‌పి సీనియర్ నాయకులు రాఘవేంద్ర మాదిగ, రాముడు మాదిగ, తిరుపాలు మాదిగ, ఆనంద్ మాదిగ, ఠాగూర్ మాదిగ, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు మనోహార్ మాదిగ, ఎన్ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మైఖేల్ విజయ్ కుమార్ మాదిగ, పుచ్చకాయలమడ కాశీనాథ్ మాదిగ, కార్తీక్ మాదిగ, బొజ్జయ్య, చంద్రశేఖర్ మాదిగ, ప్రణీత్ కుమార్ మాదిగ, రాజేష్, మాదిగ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శుభ శుక్రవారం ( గుడ్ ఫ్రైడే ) వేడుకలు



క్రైస్తవులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్‌న్యూస్ :** చాగలమర్రి మండల పరిధిలోని వివిధ క్రైస్తవ చర్చిలలో శుభ శుక్రవారం ( గుడ్ ఫ్రైడే) వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు శిలువపై పలికిన ఏడు మాటలను బోధించారు. శుభశుక్రవారం వేడుకలు ఉదయం 11:45 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు భక్తి శ్రద్ధలతో ఆయా చర్చలలో జరుపుకున్నారు. వీటితో క్రైస్తవులకు ఉపవాస దినాలు ముగిశాయి. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు శిలువపై పలికిన ఏడు మాటలను ఈ చర్చి పాస్టర్ల ముత్యాలపాడు డీనరీ, చాగలమర్రి డీనరీ, పెద్ద భోదనం పాస్టేట్, పెద్ద వంగలిపాస్టేట్, మద్దూరు పాస్టేట్, తోడేళ్లపల్లి పాస్టేట్ ఆర్ సి ఎం, మార్తోమా చర్చిలలోరెవరెండ్ సంజీవ రాజు, రెవరెండ్ జీవి చంద్రశేఖర్, రెవరెండ్ గాలిపోతు సంపత్ కుమార్, రెవరెండ్ చిరంజీవి, రెవరెండ్ విద్యాకర్ రెవరెండ్ జాన్ ప్రభాకర్,ఆర్.సి.యం ఫాదర్ ప్రకాష్, మార్తోమా ఫాదర్ ఏబిన్ క్రిస్టియన్ అసెంబ్లీ అయ్య దేవదాసు, ఫ్రాంక్లిన్, దావీదు ప్రభుకాంతయ్య బోధించారు. ఏసు క్రీస్తు శిలువపై పలికిన మొదటి మాటగా" తండ్రి మీరేం చేయుచున్నారొ వీరేరుగనుక వీరిని క్షమించు "పరి లూక 23:34 శిలువ మరణం పొందునంతగా బాధలో ఉన్నప్పటికీ సర్వ మానవాళిని వారి వారి పాప దోష నివారణలు క్షమించమని తండ్రిని వేడుకున్నాడు. రెండవ మాటగా" నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువు "పరి :– లూకా 23:43 యూదుల ఆచారం ప్రకారం ఒక వ్యక్తికి శిక్ష పడితే మరో ఇద్దరిని కలిపి ఆ శిక్షణ అమలుపరిచే విధానం ఆదేశంలో ఉండేది. అందులో భాగంగానే ఏసుక్రీస్తుకు కుడివైపున ఒకరిని ఎడమ వైపున ఒకరిని సిలువ వేసి శిక్షణ అమలుపరిచారు. అందులో ఒక దొంగ నువ్వు పాపుల రక్షకునివి కదా నువ్వు రక్షించుకొని మమ్మల్ని రక్షించమని ఏసుక్రీస్తును కోరగా, మరియొక దొంగ మనం చేసే నేరాలకు దోషాలకు ఈ శిక్ష మనకు తగినదే ఆయన ఏ పాపం చేయలేదు కనుక శిక్షకు అర్హుడు కాదని ఆ మొదటి దొంగను గద్దిస్తాడు. రెండవ దొంగ ఈ రాజ్యంలోనికి వచ్చినప్పుడు నన్ను జ్ఞాపకం చేసుకోమని ఆయనను వేడు కోవగా వెంటనే నాతో కూడా పరలోకానికి రమ్మని రెండోదొంగకు చెప్తాడు. ( దోష నివారణకు ఇది గుర్తు) మూడో మాట "అమ్మ ఇదిగో నీ కుమారుడు– ఇదిగో నీ తల్లి పరి :– యోహాను19:26,27 ఏసుక్రీస్తు శిలువపై మరణిస్తున్నాడని తెలిసి తన తల్లికి ఆదరణ చూపించేందుకు శిష్యులు చూసి అమ్మ ఇకనుండి ఇతనే నీ కుమారుడు ఇతను వద్దు నేను ఉండాలని చెబుతూ, శిష్యుని చూచి ఇకమీదట ఈమెను నీ తల్లిగా చేర్చుకొనుమని ఆదేశిస్తాడు ( తల్లికి ఆదరణ చూపించడం జరిగింది) నాలుగో మాటగా!నా దేవా నా దేవా నన్ను ఎందుకు చెయ్యి విడిచితివి"పరి :– మార్కు 15:34 సిలువపై పెట్టిన హింసలను భరించలేక చెమట, రక్తం దార దారులుగా కారుతుండడంతో, భరించలేక తండ్రిని వేడుకుంటాడు. ఐదవ మాటగా " నేను దప్పికొనుచున్నాను " పరి :– యోహాను19:28 సిలువపై పెట్టే హింసలతో భరించలేక దాహం వేయడంతో నేను దప్పికొనుచున్నానని అడగడం జరిగింది. ఆరో మాటగా, "సమాప్తమైనది" దేవాది దేవుడు యేసు క్రీస్తును ఈ లోకమునకు పంపించి సమస్త పనిని ముగించుకొని అన్ని నెరవేర్చి మానవాళి రక్షణగా నిలబడి సమస్తమును సమాప్తమైనదని పలికి తన ప్రాణం విడిస్తాడు. ఏడవ మాటగా" తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుచున్నాను" పరి:– లూకా 23:46 ఏసుక్రీస్తు పుట్టినప్పటి నుండి చనిపోయేంతవరకు సర్వ మానవాళి కోసం అనేక పనులు చేసి పనులు అన్నిటిని ముగించుకొని సిలువ మరణం పొందునంతగా లోకంలో చేసి తండ్రికి తన ఆత్మను అప్పగించెను. ఇలా ఏడు ప్రసంగాలను భక్తులకు వినిపించడం జరిగింది. శుభశుక్రవారానికి సూచనగా ప్రత్యేక ప్రార్థన నిర్వహించి భోజన వసతులు కల్పించారు. క్రైస్తవ సోదర సోదరీమణులు ఉపవాస దీక్షలు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు ఆ సంఘ కాపరులు పెద్దమనుషులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర ..స్వచ్ఛ ఆంధ్రలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయండి


కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్ న్యూస్ :** ఈనెల 19వ తేదీ మూడో శని వారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగ స్వాములు చేయాలని జిల్లా కలెక్టర్ రాజకు మారి మండల స్పెషల్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలను ఆదేశించారు. శుక్రవారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పటిష్ట అమలుపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలన్నారు. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజ ప్రతినిధులు అందరినీ ఆహ్వానించి పాల్గొనేలా చూడాలని ఎంపీడీఓలు తహశీల్దార్లను ఆదేశిం చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శులు సైతం ఈకార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. ఈమాసంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీ సైక్లింగ్ అంశంతో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని ఈమేరకు అన్ని కార్యాలయాల్లో పాడైపోయిన కీ బోర్డు, మౌస్, మానిటర్స్, సిపియు, యుపిఎస్, స్టెబిలైజర్ ఇతర కంప్యూటర్ పరికరాల జాబితాను తయారు చేసి సెంటర్లకు తరలించి జాబితాపై రశీదు తీసుకోవాలన్నారు. పనికిరాని పరికరాలకు సంబంధిత ఏజెన్సీ వారు వెలకట్టి నగదు మొత్తాన్ని అందజేస్తారన్నారు. జిల్లా అంతటా పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు.

## అహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వార్లను దర్శించుకున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** నల్లమల అరణ్యంలో వెలసిన అహోబిలం నవ నరసింహ క్షేత్రాన్ని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ ఎంపీ బైరెడ్డి శబరి సందర్శించి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్లను దర్శనం చేసుకున్నారు, ఆలయం ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చకులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి అమ్మ వార్లకు విశేష పూజలు చేయించారు. అనంతరం ఆలయ మండపంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ని అర్చకులు వేదాశీర్వాదంతో దీవించి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి చిత్ర పటం, తీర్థ ప్రసాదం అందించి సత్కరించారు. ఈ పూజల్లో కర్నూల్ ఉమ్మడి జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు గూడూరు


అహోబిలేసున్ని దర్శించుకున్న ఎంపీ డాక్టర్ శబరి

సంజీవరాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, నంద్యాల ఎంపి ఆఫీస్ ఇంచార్జి నరహరి విశ్వనాథ్ రెడ్డి, పుల్లయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అహోబిలం మఠంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మీడియా సమావేశం నిర్వహించారు.

## స్వంతగ్రామాలకు చేరుకుంటున్న వలస కూలీలు.. !



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** గత రెండు మూడు నెలలు క్రితం తమ స్వంత గ్రామాలలో వ్యవసాయ పనులు లేక పోవడం వలన వ్యవసాయా కూలీలు తమ కుటుంబాలను పోషించికొనేందు పిల్ల పాపలతో మూటాముల్లె సర్దుకోని పొట్టకూటికోసం సూదూర ప్రాంతాలైన బెంగళూరు. హైదరాబాద్. గుంటూరు. కడప తెలంగాణ వంటి రాష్ట్రలకు పత్తి. మిరప. పోగాకు కోత కోయడానికి వేలాది కుటుంబాలు వలసబాట పట్టిన సంగతి విదితమే.వ్యవసాయాకూలీలుమాత్రం తమ స్వంత గ్రామాలలో జరిగే దేవరా ఉత్సవాలు. రథోత్సవం. పండుగలకు వ్యవసాయకూలీలు అక్కడ పనులు ముగించుకుని నెమ్మదిగా కొన్ని కుటుంబాలు తమ స్వంత గ్రామాలకు చేరుకుంటున్నారు. గతంలో తమస్వంత గ్రామాల నుండి వలస వెళ్లిన వలస కూలీలు బోసి బోయిన ఊళ్ళలో వ్యవసాయ కూలీలు వరుసగా తమ స్వంత గ్రామాలకు చేరుకోవడంతో గ్రామాలలో సందడే సందడి నెలకొంది.

## సీనియర్ సిటిజన్స్ ఐడి కార్డులు తీసుకోవాలి

**– నగరపాలక అదనపు కమీషనర్ ఆర్జీవి కృష్ణ**



**కర్నూలు నగరం, మేజర్ న్యూస్ :** నగరంలో వయో వృద్ధు లు ఐడి కార్డులు తీసుకోవాలని నగరపాలక అదనపు కమీషనర్ ఆర్జీవి కృష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. 60ఏళ్లు పైబడిన పురుషులు, 50 ఏళ్లు పైబడిన మహిళలు సీనియర్ సిటిజన్స్‌గా పరిగణించబడతారని వారు తమ సచివాలయాల్లో ఐడి కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటో, రూ.40లు రుసుం చెల్లిస్తే ఐడికార్డు మంజూరు అవుతుందని దీని ద్వారా రవాణా సమయంలో వివిధ సందర్భాల్లో క్యూలైన్లు, ఇతరత్రా సమయాల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని కావున వయో వృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీవి కోరారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని బుధవారపేటలో నేడు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏపిఎస్‌పిడిసిఎల్ డిఈఈ శేషాద్రినాయుడు, ఏడిఈ నాగప్రసాదులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలని వారు కోరారు.

## జొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

**– ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని రేగడ గూడూరు గ్రామంలో శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శుక్రవారం జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో మద్దతు ధర రూ.3371లతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఒక ఎకరాకు 20 క్వింటాళ్ల దిగుబడితో గరిష్టంగా 5 ఎకరాల వరకు ఒక రైతుకు సివిల్ సప్లై వారు డిసిఎంఎస్ సొసైటి ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. వెలుగోడు మండలానికి 34 వేల క్వింటాళ్లు, బండిఆత్మకూరు మండలానికి 18 వేల క్వింటాళ్లు, మహానంది మండలానికి 600 క్వింటాళ్లు మొత్తం శ్రీశైలం నియోజకవర్గానికి 52600 క్వింటాళ్ల జొన్నలు కొనుగోలు ప్రభుత్వం చేయను న్నట్లు తెలిపారు. రైతులందరూ జొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సివిల్ సప్లై డిఎం రాజు, ఏఓ పవన్ కుమార్, డిసిఎమ్ఎస్ నవీన్, రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామ, మండల నాయకులు అన్నారపు శేషి రెడ్డి, వంగాల కృష్ణా రెడ్డి, అంబాల రామకృష్ణా రెడ్డి, రామసుబ్బా రెడ్డి, సర్పంచు రియాజ్, దేశం నారాయణ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** గుడ్ ఫ్రైడే వేడుకలను క్రిస్టియన్ సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం పట్టణంలోని సీయోనూ చర్చి నందు పాస్టర్ సుందరం ఆధ్వర్యంలో క్రిస్టియన్ సోదర, సోదరీమణులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.


ఏసు మహిమలను తెలియజేస్తున్న పాస్టర్ సుందరం

## 21న ఆదర్శ పాఠశాల 6వ తరగతి ప్రవేశ పరీక్ష

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షను ఈ నెల 21న సోమవారం ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు ఓర్వకల్లులోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ జోషిలా వాట్స్ శుక్రవారం తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్‌టికెట్, బ్లూ/బ్లాక్ పెన్, పరీక్ష ప్యాడ్‌తో 21న సోమవారం ఉదయం 9గంటలకు పాఠశాలకు చేరుకోవాలన్నారు. హాల్‌టికెట్‌లో విద్యార్థి ఫోటో లేకపోతే వారి తల్లిదండ్రులవి 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు పాఠశాలకు తీసుకురావాలని ప్రిన్సిపల్ అటెస్టేషన్‌తో విద్యార్థి పరీక్షకు హాజరు కావచ్చని తెలిపారు.

## శ్రీ చౌడేశ్వరీ అమ్మవారికి పల్లకీ సేవ


అమ్మవారి పల్లకీ సేవ దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి పల్లకి సేవను నందవరం గ్రామంలోని శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారంనాడు వైభవంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారంనాడు అమ్మవారి పల్లకి సేవను నిర్వహించడం ఆనవాయితి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో అలంకరించి వేద మంత్రోచ్ఛర నడుమ పల్లకిలో కూర్చొబెట్టి ప్రధాన ఆలయం చుట్టూ పల్లకి సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమీషనర్ మరియు ఆలయ నిర్వహణ అధికారిని కామేశ్వరమ్మ, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జలమే జీవం...జలమే బలం...జలమే సర్వం నినాదంతో

**– మే 31న సిద్దేశ్వరం వద్ద ప్రజా బహిరంగ సభ**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాయలసీమ పట్ల నిర్లక్ష్యం, వివక్ష, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి పరాకాష్టకు చేరిన ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ రాయలసీమతో సహ నెల్లూరు, ప్రకాశం జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధి దిశగా మే 31న సిద్దేశ్వరం దగ్గర ప్రజా బహిరంగ సభను నిర్వహిస్తున్నామని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రకటించారు. సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 9వ వార్షికోత్సవం సందర్భంగా సాధన సమితి కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ సాగునీటి రంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యంతో పాటు రాయలసీమకు తాగునీరు కూడా అందకుండా కృష్ణా జలాలను 2015,26వ సంవత్సరంలో కోస్తా ప్రాంతానికి తరలించిన విషయాన్ని గుర్తు చేఆరు. పాలకుల ఈ చర్యలకు నిరసనగా 2016 మే 31న వేలాదిమందికి పైగా ప్రజలే స్వచ్ఛందంగా సిద్దేశ్వరం


రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

అలుగు ప్రజా శంకుస్థాపన చేశారన్నారు. సిద్దేశ్వరం ఉద్యమ అనంతరం సిద్దేశ్వరం అలుగు నిర్మాణం పట్ల సానుకూల సందేశాలిస్తూ గుండ్రేవుల రిజర్వాయర్, వేదవతి ఎత్తిపోతల పథకం, ఆర్డీఎస్ కుడి కాలువ తదితర నిర్మాణాలకు శంకుస్థాపన, హంద్రీనీవా ప్రధానకాలువ వెడల్పు తదితర కార్యక్రమాలకు పాలకులు పాలనాపరమైన అనుమతులు ఇచ్చారని పేర్కొన్నారు. కాని ఈ పనులలో పురోగతి లేకపోగా తెగిపోయిన అలగనూరు, అన్నమయ్య ప్రాజెక్టులకు ప్రతిపాదనలతో కాలం వెళ్లబుచ్చుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. తెలుగుగంగ ప్రాజెక్టు అసంపూర్తిగా ఉండి కడప జిల్లాలో బ్రహ్మసాగర్ ద్వారా పూర్తిస్థాయిలో నీరు అందించలేకపోయిందన్నారు. వెలుగోడు రిజర్వాయర్‌కు సంబంధించిన అనేక కీలకమైన నిర్మాణాలు పూర్తి కాలేదని పాలకులలో చలనం లేదన్నారు. ఆనాడు పట్టిసీమ పూర్తయితే శ్రీశైలం నీళ్ళన్నీ రాయలసీమకే అన్న పాలకులు పట్టిసీమ పూర్తయిన వెంటనే నాలుక మడతపెట్టారని ఇప్పుడేమో గోదావరి నీళ్ళను భనకచర్లకు ఎత్తిపోస్తామని ప్రకటించడం రాయలసీమ ప్రజలను మరోసారి మోసం చేయడమేనని ఘాటుగా విమర్శించారు. రాయలసీమలో మాకు ఎక్కువ సీట్లు ఇవ్వలేదు మీకు ఎందుకు పపనులు చేయాలని గోరుకల్లు వద్ద బహిరంగ సభలో రాయలసీమ సమాజాన్ని రాష్ట్ర విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రశ్నించడాన్ని గుర్తు చేశారు. జలమే జీవం...జలమే బలం...జలమే సర్వం అనే నినాదంతో బహిరంగ సభలో ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచుతామన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు వైయన్ రెడ్డి, సామాజిక విశ్లేషకులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉద్యాన పంటల రైతు నాయకులు వెంకటేశ్వర నాయుడు, బాలీశ్వరరెడ్డి, కొమ్మా శ్రీహరి, బసవేశ్వర, కొండారెడ్డి , ఈశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



## గ్లోబు

**1. క్రీ.శ. 1492లో కొలంబస్ భారతదేశాన్ని చేరాలను కొని బయలుదేరి ఏ దీవుల వద్ద ఆగిపోయారు?**
1. కరేబియన్ దీవులు
2. హెనోలులు దీవులు 3. ఫీజీ దీవులు
4. ఫిలిప్పిన్స్ దీవులు

**2. క్రింది వాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి.**
1. భూమి స్థితి ఒక డిగ్రీ రేఖాంశం మేర జరగడానికి 4 నిమిషాలు పడుతుంది.
2. ప్రపంచాన్ని 22 కాల మండలాలుగా విభజిస్తారు.
3. ఒక్కొక్క రేఖాంశం వద్ద వేరు వేరు సమయం అవుతుంది.
4. ఒక్కొక్క కాలమండలం 150 రేఖాంశాల మేర ఉంటుంది.

**3. ఖండచలన సిద్ధాంతాన్ని రూపొందించిన శాస్త్రవేత్త ఎవరు?**
1. ఆల్ఫ్రెడ్ హెకొటియస్ 2. హెరిస్ డోటస్
3. ఆల్ఫ్రెడ్ వెజినర్ 4. ఆడమ్ స్మిత్

**4. క్రింది ఖండాలను పరిశీలించి భూమధ్యరేఖ ఏయే ఖండాల గుండా పోదో గుర్తించుము.**
ఎ. ఆసియా బి. ఉత్తరఅమెరికా
సి. దక్షిణ అమెరికా డి. యూరప్
ఇ. ఆఫ్రికా ఎఫ్. ఆస్ట్రేలియా
1. బి,ఇ మరియు ఎఫ్ 2. డి,బి మరియు ఎఫ్
3. ఎ,బి మరియు సి 4. ఎ,సి మరియు డి

**5. క్రింది వాటిని పరిశీలింపుము.**
ప్రతిపాదన (ఎ) – భూమి మీద కాలాలు ఏర్పడుతున్నవి
కారణం (ఆర్) – కక్ష తలంలో పోలిస్తే భూమి అక్షం వంగి ఉండదం.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) సరైనది కాని (ఆర్) సరైనది కాదు.
4. (ఎ) సరైనది కాదు కాని (ఆర్) సరైనది.

**6. అంటార్కిటికా మంచు కవచం అని దేనిని అంటారు.**
1. ఉత్తర ధృవం 2. ఎర్ర సముద్రం
3. కాస్పియన్ సముద్రం
4. దక్షిణ ధృవంలో విపరీతంగా కురిసిన మంచు

**7. క్రింది వాటిలో సరైన వాటిని గుర్తించండి.**
ఎ. భూమి పడమర నుండి తూర్పునకు భ్రమణం చేస్తుంది.
బి. భూమి మీద ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో ధృవాలు



విస్తరించి ఉన్నాయి.
సి. ధృవాలను కలుపుతూ గీయబడిన రేఖను 'అక్షం' అంటారు.
డి. ఈ అక్షం చుట్టూ భూమి భ్రమణం చేస్తుంది.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**8. క్రింది వాటిని జతపరుచుము.**
1. $0^0$ అక్షాంశం ఎ. గ్రీనిచ్ రేఖాంశం
2. $23^0\ ^1/_2$ ఉత్తర అక్షాంశం బి. మకర రేఖ
3. $23^0\ ^1/_2$ దక్షిణ అక్షాంశం సి. కర్కాటక రేఖ
4. $0^0$ రేఖాంశం డి. భూమధ్యరేఖ
1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3. 1–సి, 2–డి, 3–బి, 4–ఎ
4. 1–బి, 2–డి, 3–ఎ, 4–సి

**9. గ్లోబు మీద అక్షాంశాలు, రేఖాంశాలలో గీతలతో ఉన్న గళ్ళని ఏమంటారు?**
1. చతురస్రం 2. గడులు
3. గ్రిడ్ 4. పైవేవీకావు

**10. క్రింది అంశాల వాస్తవికతను గుర్తించుము.**
ఎ. చంద్రుడి పై నుండి భూమిని చూసినపుడు భూమి నీలి చందమామ లాగా కనిపిస్తుంది.
ఆర్. భూమి మీద అధిక భాగంలో మహాసముద్రాలు ఆవరించి ఉండటం.
1. ఎ మరియు ఆర్ నిజమైనవి.
2. ఎ తప్పు మరియు ఆర్ నిజం.
3. ఎ నిజం మరియు ఆర్ తప్పు.
4. ఎ మరియు ఆర్ రెండూ తప్పు.

**11. క్రింది వాటిలో సరిగ్గా జతచేసిన దానిని గుర్తించుము.**
ఎ. భూమి బల్లపరుపుగా ఉందని నమ్మిన కాలం : 600 సంవత్సరాల క్రితం
బి. శాస్త్రవేత్తలు, నావికులు భూమి గుండ్రంగా ఉందని గ్రహించిన కాలం : క్రీ.శ. 1400ల కాలం.
సి. కొలంబస్ : ఇటలీ దేశ నావికుడు
డి. కొలంబస్ ఐరోపా పశ్చిమ దిశగా బయలుదేరి భారతదేశాన్ని చేరాలనుకున్న సం. : క్రీ.శ. 1498
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**12. క్రింది మహాసముద్రాలను పరిశీలించి వాటిని అవరోహణ క్రమంలో అమర్చండి.**
1. పసిఫిక్, హిందూ, అట్లాంటిక్, ఆర్కిటిక్
2. పసిఫిక్, అట్లాంటిక్, హిందూ, ఆర్కిటిక్
3. పసిఫిక్, హిందూ, ఆర్కిటిక్, అట్లాంటిక్
4. ఆర్కిటిక్, హిందూ, అట్లాంటిక్, పసిఫిక్

**13. క్రింది వ్యాఖ్యానాలను పరిశీలించి వాటిలో సరైన దానిని గుర్తించుము.**
ఎ. భూమి ఒక బంతిలాగా గోళాకారంలో ఉంటుంది.
బి. మనం భూమి మీద పడతాం కాని, భూమిపై నుండి పడిపోం.
సి. ఎందుకంటే భూమి ఒక బలమైన అయస్కాంతంలాగా పనిచేస్తుంది.
1. ఎ మాత్రమే 2. బి మరియు సి మాత్రమే
3. ఎ మరియు బి 4. ఎ,బి మరియు సి

**14. క్రింది వానిలో గోండ్వానా భూమిలో లేనటువంటి ప్రాంతం ఏది?**
1. దక్షిణ అమెరికా 2. ఆఫ్రికా
3. మడగాస్కర్ 4. ఉత్తర అమెరికా

**15. క్రింది వాటిలో సరికాని దానిని గుర్తించుము.**
ఎ. భూమి ఖచ్చితమైన గోళాకారంగాను, గుండ్రంగాను ఉంటుంది.
బి. ఉత్తర, దక్షిణ ధృవాల వద్ద ఉబ్బెత్తుగాను, భూమధ్యరేఖ ప్రాంతంలో నొక్కుకుపోయి ఉంటుంది.
సి. భూమి ఆకృతికి సంబంధించి ఒక ఆసక్తికరమైన విషయమేమంటే మనం ఒకచోట నుంచి ఒకే దిశలో వెను తిరగకుండా ప్రయాణం చేయడం మొదలు పెడితే తిరిగి అదే స్థానానికి చేరుతాం.
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ మరియు సి 4.ఎ,బి మరియు సి

**16. గ్రిడ్ వల్ల ఉపయోగం కాని అంశం ఏది?**
1. ఒక ప్రదేశం యొక్క ఉష్ణోగ్రత తెలుసుకోవచ్చు.
2.ఒక ప్రదేశానికి ఎలా చేరుకోవాలో తెలుసు కోవచ్చు.
3. ఒక ప్రదేశం పరిమాణాన్ని తెలుసుకోవచ్చు.
4. ఒక ప్రదేశంలో సమయం తెలుసుకోవచ్చు.

**17. క్రింది అంశాల వాస్తవికతను గుర్తించుము.**
ఎ. భూమి మీద ఉత్తర, దక్షిణ ధృవాలు మంచుతో కప్పబడి ఉంటాయి.
బి. ఉత్తర ధృవం గడ్డకట్టిన మహాసముద్రంలా ఉంటుంది
సి. దక్షిణ ధృవం విపరీతంగా కురిసిన మంచుతో నిండి ఉంటుంది.
1. ఎ నిజం, బి మరియు సి తప్పు.
2. ఎ,బి మరియు సి నిజం
3. ఎ,బి నిజం మరియు సి తప్పు
4. ఎ తప్పు బి మరియు సి నిజం.

**జవాబులు :**
1)1, 2)2, 3)3, 4)2, 5)1, 6)4, 7)4, 8)2, 9)3, 10)1, 11)3, 12)2, 13)4, 14)4, 15)1, 16)3, 17)2



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# ఎకానమి APPSC, TGPSC గ్రూప్-1, 2, JL, DL



## పేదరికం (పావర్టీ)

**అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం :**
- 1993లో ఐక్యరాజ్యసమితి అక్టోబరు 17న అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవంగా ప్రకటించింది.
- యుఎన్‌డిపి, మానవ పేదరిక సూచిక అనే భావనను 1997లో ప్రవేశపెట్టినది.

**అంత్యోదయ అన్న యోజన :**
- ఈ పథకంను 2000సంవత్సరంలో ప్రారంభించారు.
- మొదట రాజస్థాన్‌లో అమలు చేసారు. తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో అమల్లోకి వచ్చింది.
- పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించటం కోసం, అధిక సబ్సిడీ ధరలకు ఆహారాన్ని అందించడం ప్రధాన లక్ష్యం.
- ఈ పథకం క్రింద పేదలకు ప్రతినెలా 35 కిలోల ఆహారధాన్యాలు అందించబడతాయి. ఇందులో 20 కిలోల గోధుమలన్నూ, 15 కిలోల బియ్యం అందించబడతాయి.
- కిలో బియ్యంపై రూ.3, గోధుమలపై రూ.2 చొప్పున సబ్సిడీ ఇవ్వబడుతుంది.
- ఈ పథకం క్రింద సంక్షేమ సంస్థలకు, హాస్టళ్ళకు కూడా బీపిఎల్ ధరలకు ఆహార ధాన్యాలను అందజేయడం జరుగుతుంది.
- 2023 నుండి ఒక సంవత్సరం పాటు లబ్ధిదారులకు ఉచితంగా ఆహారధాన్యాలు అందించాలని నిర్ణయించారు.
- 2024 నుండి వచ్చే ఐదేళ్ళపాటు ఉచిత ఆహారధాన్యాల సదుపాయం ఉన్నది.
- భారతదేశంలో 5వ పంచవర్ష ప్రణాళిక ప్రధాన లక్ష్యం పేదరిక నిర్మూలన. 4వ పంచవర్ష ప్రణాళిక కాలంలో పేదరిక నిర్మూలనను ఇందిరాగాంధీ ఇచ్చిన నినాదం 'గరీబీ హఠావో'
- మోహన్ గురుస్వామి మరియు రోనాల్డ్ జోసెఫ్ అబ్రహంలు దారిద్ర్యరేఖను పునర్ నిర్వచించారు. వీరు పేదరికపు రేఖకు విద్య, వైద్యం మరియు శక్తి మొదలైన అంశాలను చేర్చాలని సూచించారు.

ప్రాక్టీస్ బిట్స్ :

**1. కింది వానిలో ఎమ్‌పిసిఇ యొక్క పూర్తి రూపం ఏది?**
ఎ. నెలసరి తలసరి వినియోగ వ్యయం
బి. గరిష్ట తలసరి వ్యయం
సి. కనీస నెలసరి తలసరి వినియోగ వ్యయం
డి. నెలసరి తలసరి ఆదాయం
జవాబు : ఎ

**2. పేదవారి ఆహారం మరియు పౌష్టికాహార స్థాయిలను మెరుగు పరచడానికి భారత ప్రభుత్వం ఈ క్రింది వానిలో ఏ కార్యక్రమాన్ని ప్రారంభించింది?**
ఎ. సమగ్ర శిశు అభివృద్ధి పథకం
బి. మధ్యాహ్న భోజన పథకము
సి. ప్రజా పంపిణీ పథకము డి. పైవన్నీ సమాధానము : డి

**3. యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా గుర్తించబడిన పేదరికం యొక్క రెండు వర్గాలు క్రింది వానిలో ఏవి?**
ఎ. ఆదాయం మరియు సాపేక్ష పేదరికం
బి. ఆదాయం మరియు మానవ పేదరికం
సి. ఆదాయం మరియు నిరపేక్ష పేదరికం
డి. గ్రామీణ మరియు సాపేక్ష పేదరికం
జవాబు : బి

**4. ఈ క్రింది వానిలో ఏ దేశాలలో సాపేక్ష పేదరికం ఉంటుంది?**
ఎ. అభివృద్ధి చెందుతున్న దేశాలు
బి. పెట్టుబడిదారీ దేశాలు
సి. అభివృద్ధి చెందిన దేశాలు
డి. సోషలిస్టు దేశాలు.
జవాబు : సి

**5. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలకు పేదరికం యొక్క రోజువారీ కేలరీల అంచనా?**
ఎ. 2100 కంటే తక్కువ బి. 2000 కంటే తక్కువ
సి. 2200 కంటే తక్కువ డి. 2400 కంటే తక్కువ
జవాబు : డి

**6. పట్టణ ఆర్థిక వ్యవస్థలకు పేదరికం యొక్క రోజువారీ కేలరీల అంచనా?**
ఎ. 2000 కంటే తక్కువ
బి. 2100 కంటే తక్కువ
సి. 2022 కంటే తక్కువడి. 2400 కంటే తక్కువ
జవాబు : బి



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

## కూటమి ప్రభుత్వంతోనే మాదిగలకు, మాదిగ ఉప కులాలకు సమ న్యాయం

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** షెడ్ల కులాల ఎస్సీవర్గీకరణ మందాకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉధ్యమం మొదలై 30 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం ఫలితం రావడానికి మాదిగ, మాదిగ ఉప కులాల్లో ఉదయించిన సూర్యుడు పద్మశ్రీ అవార్డు గ్రహిత మందకృష్ణ మాదిగ అని, మా ఉధ్యమాలకు బడుగు బలహీన వర్గాల పోరాటానికి అండగా నిలిచి ఎస్సీవర్గీకరణ చేసి మాదిగ మాదిగ ఉపకులాలకు వెలుగునింపింది భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ, సీఎం చంద్రబాబు నాయుడులేనని ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి పెద్ద సంజప్ప మాదిగ, రామాంజనేయులు మాదిగ, ఎమ్మార్పిఎస్ మండల ఇంచార్జీ, అధ్యక్షులు చిన్న సంజన్న మాదిగలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఎమ్మార్పిఎస్ కార్యాలయం నుండి ఎమ్మార్పిఎస్ జెండా కట్టవరకు ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు చిన్న సంజన్న ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి కేక్ కట్ బాణసంచ పేల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం నరేంద్రమోడీ, చంద్రబాబు, మందాకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ అమలు కావడానికి మందకృష్ణ మాదిగ నడిపించిన మాదిగ దండోరా ఉధ్యమానికి అండగా నిలిచిన బిజెపి, సీపీఎం, సీపీఐ విప్లవ పార్టీలు, కుల సంఘాలు, ప్రజాసంఘాలు సామాజిక ఉధ్యమానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, అనుబంధ సంఘాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు మహానంది మాదిగ, పరమేష్ మాదిగ, పులి కరుణ మాదిగ, ఎమ్మార్పిఎస్ నాయకులు మల్లికార్జున, రంగస్వామి, ఉరుకుంద, శ్రీరాములు, మల్లేష్, రంగన్న, బజారి శ్రీనివాసులు, దస్తగిరి, తిప్పయ్య మాదిగలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరమ పవిత్రం..శుభ శుక్రవారం

- వడ్డెమాన్ సీఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు
- సిస్టర్ లు రాజకుమారి, సౌభాగమ్మ



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** పాపులను ద్వేషించకు.. పాపాలను ద్వేషించు.. అన్న ప్రేమ మూర్తి ..దైవ కుమా రుడు ఏసుక్రీస్తు కు కల్వరిగిరి పై సిలు వ వేసిన దినమే శుభ శుక్రవారం అని కర్నూల్ సీఎస్ఐ చర్చి సిస్టర్లురాజకుమారి, సౌభాగమ్మ ప్రసంగించారు. శుక్రవారం మండల పరిధిలోని వడ్డెమా న్ గ్రామంలోని సీఎస్ఐ చర్చిలో క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిలువలో పలికిన ఏడు మాటలు ఏమిటంటే (1).తండ్రి వీరేమి రేమి చేయుచున్నారో వీరె రగరు గనుక వీరిని క్షమించుము, (2).నేడు నీవు నాతో కూడా పరదైసులో నందువు, (3).అమ్మా! ఇదిగో నీ కుమారుడు.. ఇదిగో నీ తల్లీ,నాదేవా(4).నాదేవానాదేవా నన్ను ఎందుకు చేయి విడిచితివి (5). నేను దప్పికొనుచు న్నాను(6). సమాప్తమైనది(7). తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాను. అని క్రైస్తవ సోదరుల కు బైబిల్ ప్రసంగం చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఐ చర్చి సంఘ పెద్దలు యాట ప్రభాకర్, సగినేల జయపాల్, రాజ గారి స్వాములు, సంఘ కాపరి యాకోబు సంఘస్తులు సగినేల సుబ్బన్న, సగినేల తిరుపాల్, యవనస్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

**ఓర్వకల్లు, మేజర్న్యూస్ :** క్రీస్తు శిలువ యాత్ర యాగంతోనే మానవాళికి పాపవిముక్తి కలిగిందని ఓర్వకల్ ఆర్సిఎం చర్చి పాస్టర్ ఆనందరాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఓర్వకల్లు తో పాటు మండలంలోని నన్నూరు, లొద్దిపల్లె, ఉయ్యాలవాడ, ఉప్పలపాడు, మీదివేముల, హుస్సేనాపురం గ్రామాల్లోని చర్చిల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ ఎంతో అద్భుతంగా జరుపుకుంటున్న గుడ్ ఫ్రైడే ద్వారా ఏసు క్రీస్తు శిలువ లో పలికిన ఏడు మాటలు క్షమాగుణం, బాధ్యత, ప్రేమ, పాపపు ఒప్పుకోలు, దయా గుణాలను అలవర్చుకోవాలన్నారు. పాపుల కోసమే ఏసుక్రీస్తు ఈ లోకంలో జన్మించి శిలువలో రక్తం చిందించి



శిలువ మోసిన పాస్టర్

ప్రాణాలు అర్పించినట్లు తెలిపారు. పాపపు జీవితాన్ని వదలి క్రీస్తు చూపిన మార్గంలో నడిచి పరలోకం చేరాలని బోధించారు. పురవీధులగుండా పరిశుద్ధ శిలువ మార్గమును భక్తి విశ్వాసముతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, క్రైస్తవులు,సంఘ పెద్దలు,సంఘకాపరులు తదితరులు పాల్గొన్నారు.

## యేసు మరణం మానవాళి పాపాలకు పవిత్ర త్యాగం ..ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నందికొట్కూరు మేజర్ న్యూస్ :** యేసు మరణం మానవాళి పాపాలకు పవిత్ర త్యాగం, మనవాళి రక్షణ కోసం ఏసుప్రభు సిలువ వేయబడ్డారని నంద్యాలపార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం నందికొట్కూరుపట్టణం మారుతీ నగర్ లో ఉన్న హెూలీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రై డే వేడుకలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిముఖ్య అతిథిగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మానవాళి రక్షణ కొరకు ఏసుక్రీస్తు ప్రభువు సిలువవేయబడిన దినముగా శుభ శుక్రవారముగా క్రైస్తవులు ఈ పండుగను జరుపుకుంటారని, ఏసుప్రభువు చూపిన దయ, ప్రేమ, కరుణలను అందరూ పాటించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, టీడీపీరాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి పాల్గొన్నారు.

### అట్టహాసంగా వైసిపి యువ నాయకులు
## బుసినే చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు..



**ఆలూరు మేజర్ న్యూస్ :** ఆలూరు వైసిపి ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి కుమారుడు యువ నాయకుడు బుసినే చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు ఆలూరు పట్టణంలో అంబేద్కర్ సర్కిల్లో %వీఆర్ టీఎ% నాయకులు భాస్కర్ నాయుడు,బాబు,అరికెర వీరేష్, మండల కన్వీనర్ మల్లికార్జున, గుర్రం రాము,కమ్మరచేడు వీరేష్ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్ ఆశయాలతో యువతను పార్టీలో మరింత ప్రోత్సాహం అందించడానికి కృషి చేస్తామని ఐటి,సోషల్ మీడియా ద్వారా ప్రజలను చైతన్య పరుస్తామన్నారు. రాజు,కురువల్లి రాముడు,శివ,రఘు పాల్గొన్నారు.

### సుంకులమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**ఆలూరు,మేజర్ న్యూస్ :** ఆలూరు మండలంలోని కమ్మరచేడు గ్రామంలో వెలసిన సుంకులమ్మ దేవా లయంలో గ్రామ పెద్దలు



సుంకులమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే విరుపాక్షి

మాజీ మార్కెట్ యార్డు ఛైర్మెన్ మల్లికార్జున రెడ్డి ఆహ్వానం మేరకు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ దేవతలు గ్రామంలో శాంతిని చేకూరుస్తారని వారి చల్లనిదీవెనలు గ్రామంపై ఉండాలని కోరారు. అనంతరం వైసీపీ నాయకులు వారికి శాలువా కప్పి పూలమాలతోసన్మానించారు. కార్యక్రమంలో నాయ కులు గిరి,శ్రీధర్ రెడ్డి,వీరభద్రా రెడ్డిలు పాల్గొన్నారు.

## పెద్దకడుబూరులో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు





**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలం లో.కల్లుకుంట. కంభళదిన్నే. హెచ్. మురువణీ. కంభళ దహాల్. చిన్నతుంభళం. బసలదొడ్డి. పెద్దకడుబూరు. మేక డోనా. జాలవాడీ. తారాపురం. తదితర గ్రామాలలో శుక్రవారం క్రైస్తవులు గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా క్రైస్తవులు ఉదయం 11.50 గంటల సమయంన ఆర్సీఎం చర్చీ ఫాదర్ రెవరెండ్ సంజీవకుమార్ అధ్వర్యంలో క్రైస్తవులు క్రీస్తును స్తుతిని స్తుతిస్తూ గ్రామంలో పురవీదుల గుండా శిలువ యాత్ర కొనసాగించారు. అనంతరం వారు చర్చీలోకి ప్రవేశించి ప్రత్యేక ప్రార్ధనలు పాల్గొని ఫాదర్ రెవరెండ్ సంజీవకుమార్ క్రీస్తు శిలువపై పలికిన ఏడుమాటలగురించి క్రైస్తవ భక్తులకు బోదించారు. సిఎస్ఐ చర్చీ రెవరెండ్ పాష్టర్ ముత్తుమనోహర్ బాబు ప్రత్యేక ప్రార్ధనలు పాల్గొని ఏసు శిలువ తాను పలికిన ఏడుమాటలగురించి క్రైస్తవుభక్తులకు బోదించారు. అంతేకాకుండా క్రీస్తు మానవాళి కొరకు ఏసుక్రీస్తు శిలువపై తన బిడ్డల కొరకు తన ప్రాణ త్యాగం చేసిన గురించి వివరించారు. అధేవిధంగా ఏసుక్రీస్తు లో కలిగి ఉన్న గుణము లను ప్రతి క్రైస్తవ బిడ్డలో కలిగి ఉండాలని అయన క్రైస్తవ భక్తులకు సందేశాన్ని ఇచ్చారు. అయా చర్చీల సెక్రటరీలు. సంఘపెద్దలు. క్రైస్తవులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి – ఎంపీపీ

**శిరివెళ్ల, మేజర్న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని శిరివెళ్ల మండల ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీమ్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నురాన్ మసీదు ప్రాంగణంలో ముస్లీం సంఘాల నాయకులు, ప్రముఖులతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మహమ్మద్ వసీమ్ మాట్లాడుతూ ముస్లీంల సంక్షేమాన్ని విస్మరించడం అన్యాయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ముస్లీంల స్వేచ్ఛను అణచివేసేలా వక్ఫ్ బోర్డ్ చట్టాన్ని సవరించిందని అన్నారు. వెంటనే ఆ చట్టాన్ని రద్దు చేసి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా వేసిన పిటీషన్ను స్వీకరించడం హర్షనీయమని అన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ మహ్మద్ వసీమ్, ముస్లీం సంఘాల నాయకులు

# ఈదురు గాలులతో వర్షం

**పాములపాడు, మేజర్ న్యూస్ :** శుక్రవారం గాలివాన బీభత్సంసృష్టించింది బలమైన ఈదురు గాలులకు పాములపాడు మండల కేంద్రం లో కర్నూలు గుంటూరు ప్రధాన రహదారి పై చెట్టు విరిగిపడి ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది స్థానికులు జెసిబి సహాయం తో చెట్టును పక్కకు తొలగించారు మరో వైపు కొన్ని చోట్ల కరెంటు స్తంభాలు విరిగి తీగలు రోడ్డుపై వేలాడుతుంటే సిబ్బంది తొలగించి వాహన రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు వర్షం పడడంతో విద్యుత్ సరఫరాలేకపోవడంతో ప్రజలు తీవ్రఇబ్బందులకు గురి అయ్యారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** అవుకు మండలం మంగంపేట గ్రామానికి చెందిన కీ.శే. తొగ్రి చిన్న రామాంజ నేయులు వారి సతీమణి ఈశ్వరమ్మ దంపతుల కుమారుడు వివాహ వేడుకలో బి.సి రాజారెడ్డి పాల్గొన్నారు. శుక్రవారంనాడు బనగానపల్లె పట్టణంలోని ఎం.ఎస్ ఫంక్షన్హాల్లో రామాంజనేయులు, రామేశ్వరీల వివాహం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు బనగానపల్లె పట్టణ మాజీసర్పంచ్ బి.సిరాజారెడ్డి హాజరైనూతనవధూవరులను ఆశీర్వదించారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న బి.సి రాజారెడ్డి

## ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం



**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండలం లోని శెట్టివీడు గ్రామ సమీపంలో అహెూభిళంకు వెళ్ళే రహదారిలో విశ్రాంత ఎస్ఐ నర్సయ్య దంపతుల సహకారంతో శ్రీ అభయ ఆంజనేయ స్వామీ విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు నరసింహ ప్రసాద్ శాస్త్రి,ప్రతాప్శర్మ మంత్రోచ్ఛారణ నడుమ,అభినవ శంకరానందస్వా మీ ఆధ్వర్యంలోఅభయాంజనేయస్వామీ, గణపతి,నందివిగ్రహ ప్రతిష్ట మహెూత్సవం, పూర్ణాహుతి,కలశపూజ,నవగ్రహపూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం చేసారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసిం హారెడ్డి,గుత్తి నరసింహులు,సల్లా నాగరాజు, కొండారెడ్డి,శంకరాచారి,సురేంద్ర,పాల్గొన్నారు.

సూర్య

శనివారం | 19 ఏప్రిల్ 2025

## రామ రామ ఇదేమి విడ్డూరం ..

# బంటు హనుమ భూములపై రుణాలా..!

- ఇనాం భూములకు అప్పులు ఎలా ఇచ్చారు..?
- ఈఓ కులాభిమానం చూపుతున్నారా..?
- దేవుని భూమి విలువ రూ.9 కోట్లు
- ఏడాది రూ. 6 లక్షలు కౌలు
- ఆదాయం ఉన్నా.. దీపం నూనె కరువు
- అర్చకుల నోట్లో మట్టి



శ్రీ ఆంజనేయస్వామి దేవాలనం ( నదికైరవాడి)



| | | |
|---|---|---|
| AVADI/NADIKHAIRAVADI W-B: 0-0 5 Acres Boundires: [N]: NADI [S] A [E]: VIRUPAKSHAPPA LAND [W]: R. ND | (R) 11-10-2012 (E) 17-09-2012 (P) 11-10-2012 | 0206 Mortgage deed by small farmer Mkt.Value:Rs. 0 Cons.Value:Rs. 80000 |
| ADI W-B: 0-0 SURVEY: , 4, EXTENT: , 2.00 L | (R) 25-01-1993 (E) 26-12-1992 (P) 25-01-1993 | 23A DMORTGAGE Mkt.Value:Rs. 10000 Cons.Value:Rs. 10000 |

ఇద్దరు అనుభవదారులు రుణం పొందిన నివేదిక

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రామ రామ త్రేతాయుగంలో మీ బంటు హనుమంతునికి కలికాలంలో కష్టాలు వచ్చి పడ్డాయి.. కలి పురుషులు ఆడుతున్న విధి నాటకంలో దేవుని భూమికి భద్రతనే కరువైంది.. మీ బంటు ఆంజనేయుడి ఇనాం భూములను తాకట్టు పెట్టే ఘనులు ఈ కలికాలంలోనే చూస్తున్నాం.. దేవుని భూమికి భద్రత కల్పించాల్సిన అధికారులు కులాభిమానం చాటుకుంటున్నారని అర్థం అవుతుంది.. మాన్యం భూమి విలువ నేడు రూ.9 కోట్లు .. దాన్ని కాపాడాల్సిన బాధ్యత దేవాదాయశాఖ అధికారులకు లేదా అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి..కేవలం ఒక ఏడాది కౌలు రూపంలో రూ .6 లక్షలు దేవుని ఖాతాలో జమ అవుతుంది. అలాంటిది కనీసం దీపం వెయ్యడానికి నూనె కరువైంది.. అర్చకుల కష్టాలు తీరడం లేదు.. వారి నోట్లో మట్టికొడుతూ అనుభవం పేరుతో ఆ భూములను తాకట్టుపెట్టి రుణాలు పొందారు కలి పురుషోత్తంలు.. నిన్నటి దినం సూర్య వెలువరించిన నందవరం మండలం నదికైరవాడి గ్రామంలో కొలువైన శ్రీ ఆంజినేయస్వామి ఆలయ భూమిపై " అంజన భూమిపై.. అప్పుల భారం " కథనం వాస్తవ రూపం దాల్చుతుంది నివేదికల ఆధారంగా..

నందవరం మండలం నదికైరవాడి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి ఇనాం భూమి 23.89 ఎకరాలు సర్వేనెంబర్ 4 నందు కలదు. సదరు భూమిని గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తుల చేతిలో 5.97 ఎకరాలు మాదిరిగా 11.94 ఎకరాలు అనుభవిస్తున్నారు. సమీప గ్రామం ఐ కొట్టాలలో నివాసం ఉంటున్న మరో ఇద్దరు సెటిలర్లు 11.95 ఎకరాల భూమిని తమ ఆదీనంలో ఉంచుకున్నారు. ఆలయ భూమిని తమ ఆదీనంలో అనుభవిస్తున్నామని రెవిన్యూ నివేదికల్లో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. అంతటితో ఆగక నందవరంలో ఓ ప్రభుత్వ బ్యాంకులో సదరు భూమిపై ఇద్దరు అనుభవదారులు ఇనాం భూములపై రుణాలు పొందారు.. సదరు భూమి నుండి లక్షల రూపాయలు ఆదాయం పొందుతున్నా దేవునికి దీపం,దూపం, నైవేద్యం కూడా కరువు చేశారు. దాదాపు రూ. 9 కోట్ల రూపాయల విలువైన భూమి అనుభవం అనే పేరుతో అన్ని చేసుకుంటున్నా వారిపై దేవాదాయ భూములను రక్షించాల్సిన ఆ శాఖ అధికారుల ఇక్కడ కులాబిమానం చూపుతున్నారు అనే అపవాదను మోసుకుంటున్నారు. భూమిపై రుణాల నివేదికలను మేజర్‌న్యూస్ సోదించగా అందులో అనుభవదారులు రుణాలు పొందినట్లు తేటతెల్లం అయ్యింది.. దేవుని భూములకు రుణబారం కలిపురుషులు పెట్టారు.. దాన్ని వారితో తీర్చేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. అంతేకాక ఇటీవల ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూసర్వేలో అనుభవదారులకు ఎల్‌పి నెంర్లు కేటాయిస్తే అందకు దేవాదాయ శాఖ అధికారులు సహకారం మెండుగా ఉన్నట్టే కనిపిస్తుందని గ్రామస్తులు గగ్గోలు పెడుతు న్నారు. ఇంత జరుగుతున్నా ఇందుకు సంబందించిన దేవాదాయవాఖ అధికారి మాత్రం తమకేమి పట్టదన్నట్లు వ్యవహరిస్తునారని అర్థం అవుతుంది. మరో వారం రోజుల్లో నదికైరవాడి గ్రామంలోని భూములకు రెవిన్యూ అధికారులు సర్వేలు పూర్తి చేసి ఎల్‌పి నంబర్లు కేటాయించబోతున్నారని సమాచారం నాటికైనా దేవాదాయశాఖ అధికారులు మేలుకుంటారా లేదా అన్నది వేచిచూడాలి.

**హిందూ, ధార్మిక సంస్థలు ఆదోళనకు సిద్ధం ..? :** కోట్ల రూపాయలు విలువలు చేసే ఆలయ భూములను దేవాదాయవాఖ అధికారులు కాపాడుతారు అనుకుంటే అది జాడ కూడ కూడా కనిపించక పోవడంతో హిందూ, దార్మిక సంఘాలు సంఘటితంగా పోరాడేందుకు సిద్దం అవుతున్నట్లు తెలుస్తుంది.. కనీసం కౌలు రూపేన వచ్చె లక్షల రూపాలయలను కూడా దేవాదాయ శాఖ అధికారులు అనుభవదారులనుండి తీసుకోలేక పోతున్నారంటూ హిందూ దేవాలయాలపై వారికున్న జాగ్రత్తలు ఏపాటివో అర్థం అవుతున్నాయంటూ మండిపడుతు న్నాయి. ఇనాం భూములకు రుణాలు ఎలా ఇచ్చారో సదరు బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

---

## ఈ-వ్యర్థాల పునర్వినియోగమే మానవాళికి రక్ష

**52 వార్డుల్లో ఈ-వ్యర్థాల సేకరణ కేంద్రాల ఏర్పాటు**

**నగర కమిషనర్ రవీంద్రబాబు**





**కర్నూలు, మేజర్ న్యూస్ :** సమాజంలో పర్యావరణానికి ఈ-వ్యర్థాలు తీవ్ర హాని చేస్తున్నాయని, వాటిని పునర్వినియోగిం చడమే మానవాళి మనుగడకి రక్ష అని నగరపాలక కమి షనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ పొట్టిశ్రీరాములు చిల్డ్రన్స్ పార్కులో పారిశుధ్య విభాగం సిబ్బ ందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన ర్ మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రోజురోజుకు వినియోగం పెరుగుతూ, సమాజం లో ముంచెత్తుతున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల వ్యర్థాలను పూర్తిస్థాయిలో పునశ్శుద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ-వ్యర్థాలను భూమిపైన, నీటిలో పడేస్తుండటంతో పర్యావరణానికి, మానవాళికి హాని కలుగుతోందని, వీటిని దహనం చేయడం వల్ల కర్బన ఉద్గారాలు విడుదలై ప్రకృతిపై, జనజీవనంపై దుష్ప్రభావం చూపుతున్నాయని చెప్పారు. పాడైన టీవీలు, ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డులు, మెమొరీ చిప్లను పారవేసినప్పుడు అందులోని భార లోహాలు వివిధ రసాయనాలను విడుదల చేస్తాయని, అవి భూగర్భ జలాలను విషపూరితం చేస్తున్నాయని పేర్కొన్నారు. కలుషిత రసాయనాలను పీల్చేవారు, కాలుష్య జలాలను తాగినవారు క్యాన్సర్, మెదడు, నాడీ వ్యవస్థ, కాలేయం, మూత్రపిండాలు సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ-వ్యర్థాలను సేకరించి, వాటిల్లో అవసరమైనవాటిని ఉత్పాదక, పునర్విని యోగం, పునరుత్పాదక రంగాలకు పంపేందుకు ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా శనివారం నగరం లో అన్ని వార్డుల్లో ఈ-వ్యర్థాల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, నగర ప్రజలు తమ గృహాల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను అందించాలని కోరారు. ఈ-వ్యర్థాల కేంద్రం కోసం స్థానిక సానిటేషన్ ఇంస్పెక్టర్ లేదా స్థానిక సచివాలయ శానిటేషన్ సెక్ర టరీని సంప్రదించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమం లో కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ ఈఈ పి.వి. కిషోర్ రెడ్డి, గ్రీన్ గ్లోబల్ రీసైక్లర్స్ ప్రతినిధులు పవన్,అలోక్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తనిఖీదారులు, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

**రేపు స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర ర్యాలీ :** రాష్ట్ర ప్రభుత్వ స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తుంది. ఈ శనివారం ఈ-వ్యర్థాల దుష్ప్రభావా లు, పునర్వనియోగం, వాటి సేకరణకు కౌంటర్లను ఏర్పాటు చేస్తుంది. అందులో భాగంగా శనివారం ఉద యం 9 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీ లోని నూతన కౌన్సిల్ హాల్లో రాష్ట్ర పరిశ్రమలు, వాణి జ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్, జాయింట్ కలెక్టర్ బి.నవ్య, కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఈ-చెక్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిం చనున్నారు. అనంతరం అక్కడి నుండి అశోక్ నగర్ పంప్ హౌస్ వద్దనున్న 'త్రిబుల్ ఆర్' సెంటర్ వరకు ర్యాలీగా వెళ్తారు.

---

## తిరుమల తిరుపతి దేవస్థానంలో వైసీపీవి చిల్లర రాజకీయాలు

**నాస్తికులు భూమన ఆరోపణలు..**
**దెయ్యాలు వేదాలు వళ్ళించినట్లుంది..**
**ఆర్ కె .రోజా విమర్శలు జీవిత జట్కా బండి కొత్త చిత్రంలో నటుల కోసం చూస్తున్నట్లుంది.**
**గత వైసీపీ పాలనలో దేవతలకు, ఆలయాలకు, రథాలకు రక్షణ కరువు**
**పవన్ కళ్యాణ్ కుమారుడు చిన్న పిల్లాడి పై ఆర్ కె రోజా మాటలు ఆమె దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం**
**- టీటీడీ గోశాలపై భూమన ఆరోపణలు అర్థరహితం**
**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బైరెడ్డి శబరి

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** తిరుమల తి రుపతి దేవస్థానం గోశాలపై మాజీ ఎమ్మెల్యే, మాజీ టీటీడి చైర్మన్ భూ మన కరుణాకర్ రెడ్డి ఆరోపణలు వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని నంద్యాల పార్లమెం ట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శుక్రవారం సా యంత్రం అహోబిలం క్షేత్రంలోని భూదేవి శ్రీదేవి సమేత లక్ష్మీ నరసింహా స్వామిని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి దర్శించుకున్నారు. అ నంతరం ఆమె విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ దేవుని మీద నమ్మకం లేని వ్యక్తి, ర్యాడికల్స్ సం స్థల్లో పనిచేస్తూ కొట్లాది మంది ఆరాధ్య దైవం తిరుపతి శ్రీ వెంక టేశ్వరస్వామిని నల్ల రాయి, చెప్పు తో కొడితే ఏ మౌతుందన్న భూమ న కరుణాకర్ రెడ్డి కుట్ర రాజకీయా లను టీటీడి భక్తులే తిప్పికొట్టాల ని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. గత వైసీపీ ఇదేళ్ళ పాలనలో రాష్ట్రం లో దేవాలయాలకు, దేవుళ్ళకు, దే వుని భూములకు, దేవుని రథంలకు రక్షణ లేదని ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు. టీ టీ డి చైర్మన్ గా భూమన పనిచేసిన కాలంలో అనేక అక్రమాలు జరిగాయన్న ఆరోపణల కు ముందు భూమన సమాధానం చెప్పాలని ఎంపీ శబరి డిమాండ్ చే శారు. గోశాల గురించి మాజీ మం త్రి ఆర్ కె రోజా తిరుపతిలో చేసిన హడావిడిని చూసి ప్రజలు నవ్వుకు ంటున్నారని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుమారుడు చిన్న పిల్లాడు అని చూడకుండా ఆర్ కె రోజా మాట్లాడడం ఆమె దిగజారు డు రాజకీయాలకు నిదర్శనం అని, వైసీపీ కొత్త బతుకు జట్కా చిత్రం కోసం నటులను ఎతుక్కున్నట్లు ఉం దని, మహిళగా రోజా ఆలా మా ట్లాడడం మంచిది కాదన్నారు. రా ష్ట్రంలో సీఎంనా యకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం ప్రజల కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం మాత్రమే పని చేస్తుందని, వైసీపీ ఆరోపణలు పట్టించుకోవాల్చిన అవసరం లేదని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు.

---

## భక్తీ శ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే వేడుకలు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్ల మండలంలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం తెల్లవారు జాము నుంచే అనే ప్రార్థనా మందిరాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి యేసు శిలువలో చేసిన త్యాగాన్ని, ప్రేమను మన్ననం చేసుకున్నారు. సమస్త మానవాళి కోసం దేవుడు తన రక్తాన్ని చిందించి చేసిన త్యాగాన్ని గుర్తుకు చేసుకుంటూ అన్ని ప్రార్థనా మందిరాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోవెలకుంట్ల లోని సీఎస్ఐ చర్చి, హోసన్న మందిరం, నూతన ఎరుషలేము ప్రార్థనా మందిరం, తదితర మందిరాలలో ప్రత్యేక ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. పాపుల కోసం దేవుడు తన రక్తాన్ని చింధించారని పలువురు ఫాస్టర్లు యేసు త్యాగం, ప్రేమను గురించి వివరించారు.